క్లుప్తంగా

జగనన్న పాల వెల్లువతో లాభాలు



రామచంద్రపాలెంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు

కోటవురట్ల : జగనన్న పాలవెల్లువతో పాడి రైతుకు మంచి లాభాలు వస్తాయని ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు అన్నారు. రామచంద్రపాలెంలో పాడి రైతులతో సమావేశం నిర్వహించి పాలవెల్లువపై శనివారం అవగాహన కల్పించారు. అమూల్ కంపెనీ ద్వారా పాల సేకరణ చేపట్టి పాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పెట్ల రాంబాబు, అమూల్ టీమ్, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

'సెజ్‌లో స్థానికులకు ఉపాధి కల్పించాలి'

రాంబిల్లి : సెజ్‌లో పరిశ్రమలతో పాటు నేవీ నిర్మాణ పనుల్లో స్థానికులకు ఉపాధి కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి జి. దేముడు నాయుడు కోరారు. ఆయన శనివారం వాడన ర్సాపురం, కొత్తపట్నం సచివాలయాల ఉద్యోగులకు వినతిపత్రాలు అందజేశారు. నేవీ నిర్మాసితుల సమస్యలు పరిష్కరించాలని, ఆయా గ్రామాల్లో విష జ్వరాల అదుపునకు వైద్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని దేముడునాయుడు కోరారు.

వైఎస్సార్‌సీపీలోకి మాజీ ఎంపీటీసీ



దేముళ్లు తదితరులతో ఎమ్మెల్యే కన్నబాబురాజు

రాంబిల్లి : జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యపడుతుందని ఎమ్మెల్యే యు.వి. రమణ మూర్తిరాజు(కన్నబాబు) అన్నారు. రాంబిల్లిలో శనివారం పెదకలవలాపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యుడు రావి దేముళ్లు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆయనకు ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, ఎంపీపీ జి.శిరీషశ్రీనుబాబు, జెడ్పీటీసీ ధూళి నాగ రాజు, సర్పంచ్ యలమంచిలి కనకారావు, అందె ఈశ్వరరావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి ఫ్యాన్ల వితరణ



అంగన్‌వాడీ కేంద్రానికి ఫ్యాన్లు అందజేస్తున్న శంకర్

నక్కపల్లి : మహానేత వైఎస్సార్ 14వ వర్ధంతిని పురస్కరించుకుని నక్కపల్లి కొత్తపేటలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రానికి కాంగ్రెస్ నాయకుడు మేడేటి శంకర్ రెండు ఫ్యాన్లు విరాళంగా అందజేశారు. శనివారం వైఎస్సార్ వర్ధంతిని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించారు. వై.ఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారుల కోసం ఫ్యాన్లు అందజేశారు. మహానేత జ్ఞాపకాలు ప్రతి ఒక్కరి గుండెల్లో పదిలంగా ఉన్నాయని శంకర్ పేర్కొన్నారు. పార్టీలకు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన వైఎస్సార్ పేదల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘు, శ్రీనివాసరావు, త్రినాథరావు పాల్గొన్నారు.

మునగపాకలో రక్తదాన శిబిరం

మునగపాక: జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదినం సందర్భంగా మునగపాక జనసేన కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జి సుందరపు విజయకుమార్‌తో పాటు పలువురు రక్తదానం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ టెక్కలి పరశురామ్, పార్టీ నేతలు చంద్ర మోహన్, సరోజిని, వేగి కుమార్ పాల్గొన్నారు. నాగులాపల్లిలో కూడా జనసేన కార్యకర్తలు రక్తదానం చేశారు.

ఎస్.రాయవరం: సినీ నటుడు పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా అడ్డురోడ్డులో రక్త దాన శిబిరం నిర్వహించారు. సుమారు 60 మంది యువకులు రక్తదానం చేశారు. 50 మంది నిరుపేదలకు నిత్యావసర వస్తువులు, కూరగాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గెడ్డం బుజ్జి, సత్తిబాబు పాల్గొన్నారు.



పాయకరావుపేటలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, చిక్కాల రామారావు



కోటవురట్లలో మహానేతకు నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ రాజు, వైస్ ఎంపీపీ సీతారామరాజు



నక్కపల్లి పార్టీ కార్యాలయం వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఏపీఈడబ్ల్యూఐడీసీ డైరెక్టర్ వీసం

పేదల గుండెల్లో చిరస్మరణీయంగా వైఎస్సార్

- మహానేత వై.ఎస్.రాజశేఖరరెడ్డికి ఘన నివాళులు
- వాడవాడలా వర్ధంతి కార్యక్రమాలు

పాయకరావుపేట : పేదల పెన్నిధిగా వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి అందరి హృదయాల్లో చిరస్మరణీయంగా ముద్రవేసుకున్నారని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణంలో గల వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్‌పర్సన్ పెదపాటి అమ్మాజీ మాట్లాడుతూ వైఎస్సార్ తన హయాంలో ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, పింఛన్లు, ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారన్నారు. అదే విధంగా అయన తనయుడు వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోను ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడం కోసం ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడుసాయి బాబా, జెడ్పీటీసీ సూరిబాబు, ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, పార్టీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీను, పాయకరావుపేట, నామవరం పీఏసీఎస్‌ల అధ్యక్షుడు దేవవరపు రాజేష్‌ఖన్నా, కె.ఆర్.ఎస్.సందరీలత, వైస్ ఎంపీపీ పల్లేల స్వామి, మండల కో ఆప్షన్ సభ్యులు కాధా రామకృష్ణ, ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, నాయకులు కేశనకుర్తి సత్తిబాబు, పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

- మంగవరం గ్రామంలో సర్పంచ్ వంగలపూడి సరస్వతీ రామారావు, ఎంపీటీసీ గూటూరు విజయలక్ష్మి రామగోవిందులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకటనగరం గ్రామంలో రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపల్లి శ్రీను, పాల్తేరులో దేవవరపు వెంకటేశ్వరరావు, కొంకిపూడి రామకృష్ణ, కుమారపురంలో నీలాపు మహేష్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, చిరంజీవిరెడ్డి, శ్రీరాంపురంలో పలువురు పార్టీ నాయకులు, రాజగోపాలపురంలో గోవిందరెడ్డి వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కోటవురట్ల : మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్ఎస్ సీతారామరాజు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ కిల్లాడ సాయి, సర్పంచ్ అనిల్‌కుమార్, ఎంపీటీసీ రాంబాబు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. పాములవాకలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో సర్పంచ్ సత్యవతి, విద్యార్థులు మహానేతకు నివాళి అర్పించారు. వృద్ధులకు వస్త్రాలు, విద్యార్థులకు పెన్సిల్ బాక్సులు, పెన్నులు, నోట్ పుస్తకాలు అందజేశారు. కె.వెంకటాపురంలో జరిగిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైల శ్రీరామ్మూర్తి, చిట్టిబాబు, నాని పాల్గొన్నారు.

నక్కపల్లి : వైఎస్సార్ 14వ వర్ధంతి సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, రాష్ట్ర పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ డైరెక్టర్, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు వీసం రామకృష్ణ పాల్గొని మహానేతకు నివాళులు అర్పించారు. బీబీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్‌టీసీ కాంప్లెక్స్ ఆవరణలో డాక్టర్ బి.బింగారయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్యశిబిరాన్ని వీసం ప్రారంభించారు. అనంతరం వెయ్యిమందికి అన్న సమారాధన జరిపారు. పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ సభ్యురాలు కాసులమ్మ, వైస్ ఎంపీపీ వీసం నానాజీ, పీఏసీఎస్ అధ్యక్షుడు పొడగట్ల పాపారావు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు తాజుద్దీన్, ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ పెంకులరాజు, సర్పంచ్‌లు తళ్ల భార్గవ్, నేతల రత్నకుమారి, వెదుళ్ల రమణ, కర్రి రాజబాబు, చందిన కొండలరావు , సురేష్‌వర్మ, పొడగట్ల వెంకటేష్, సాదిరెడ్డి శ్రీను, సన్యాసిరావు, ఎంపీటీసీలు గంటా తిరుపతిరావు, పక్కుర్తి రమణ, తంగెళ్ల కృష్ణ, కొల్నాటి బుజ్జి, గొర్ల గోవిందు, తోటసత్తిబాబు, అల్లాడకొండ, బంగార్రాజు, దండు బలరామరాజు, వేగేశ్న చంటి కాకర వెంకటరావు, ఎల్లేటి సత్తిబాబు, గండేపల్లి ప్రకాష్ పాల్గొన్నారు. సారిపల్లిపాలెం జంక్షన్‌లో మండల పార్టీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే బాబూరావు పాల్గొని వై.ఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. నక్కపల్లి ఏరియా ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. నక్కపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు యలమంచిలి తాతబాబు, మాజీ ఎంపీపీ బొల్లం బాజ్జి, సింహాచలం దేవస్థానం ఆహ్వానితురాలు శేషారత్నం, సర్పంచ్‌లు నాగ అప్పలరాజు, నర్సింహమూర్తి, ముసలయ్య, రమణ, ఎంపీటీసీలు, లొడగల చంద్రరావు బచ్చలరాజు, సూరాకాసుల గోవిందు పాల్గొన్నారు.

మునగపాక: వాడ్రాపల్లిలో దివంగత నేత రాజన్న విగ్రహానికి వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు. బడుగు,బలహీన వర్గాల సంక్షేమానికి రాజన్న ఎనలేని సేవలందించారని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎనలేని సేవలందిస్తున్నారన్నారు. సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, సచివాలయ కన్వీనర్ పెతకంశెట్టి రామజోగినాయుడు, పార్టీ నేత భాస్కరరావు, భూలేక పాల్గొన్నారు. మునగపాకలోని నందీశ్వర కళా ప్రాంగణం ఎదురుగా ఉన్న మహానేత రాజన్న విగ్రహం వద్ద డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, ఎంపీటీసీలు సూరిశెట్టి రాము,బోడకుర్తి గణేష్, మళ్ల కాశీ సురేష్, సర్పంచ్‌లు దిమ్మల అప్పారావు, గంగప్పలనాయుడు, మహిళా నేత శీరా రమణమ్మ, సచివాలయ కన్వీనర్ బొడ్డేడ మహేష్, పీఏసీఎస్ అధ్యక్షుడు రామ్మోహనరావు, మాజీ అధ్యక్షుడు కొండలరావు, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ చెల్లయ్యనాయుడు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాండ్రేగుల జగన్ పాల్గొన్నారు. వాడ్రాపల్లిలో సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు పేదలకు బియ్యం పంపిణీ చేశారు.



వాడ్రాపల్లిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్



మునగపాకలో మహానేత రాజన్నకు నివాళులర్పిస్తున్న డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ

రాంబిల్లి : రాంబిల్లిలో శనివారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే రమణమూర్తిరాజు మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. కొత్తగా నియమించిన ఐదుగురు వలంటీర్లకు నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సుకుమారవర్మ, ఎంపీపీ శిరీష శ్రీనుబాబు, జెడ్పీటీసీ నాగరాజు, ఎంపీడీవో కొండలరావు, మండల సచివాలయ కన్వీనర్ కె.రామకృష్ణ పాల్గొన్నారు.

- దిమిలిలో సర్పంచ్ బంగారు చిలుకు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహానేత విగ్రహానికి సర్పంచ్ సహా పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కట్టుబోలులో శిష్టకరణాల సంఘం నాయకుడు దశమంతరావు వెంకట సన్నయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్‌కు ఘన నివాళులర్పించారు.

యలమంచిలి : ఏటికొప్పాకలో జెడ్పీటీసీ సేనాపతి సంధ్యారాణి, వైఎస్సార్‌సీపీ శ్రేణులు, వలంటీర్లతో కలిసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రతాప్‌బాబు, కరణం రవి, బంగారుబాబు, సచివాలయ కన్వీనర్లు దిమిలి రమణబాబు, గొంతుమూర్తి రమణబాబు, బాబ్జి, శివకృష్ణ, వెంకినాయుడు ,శ్రీను, సతీష్ పాల్గొన్నారు.

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని ఉప్పవరంలో వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉప్పవరం సచివాలయం కన్వీనర్ చిన్ని శ్రీనివాసరా వు, పందల శ్రీను,పల్లి శ్రీను,మాజీ సర్పంచ్ చిన్ని సత్యారావు, చిన్ని సుబ్రమణ్యం,త్రినాథ్,సన్యాసిరావు,నాగేశ్వరరావు పాల్గొన్నారు.

- వైఎస్ఆర్ 14వ వర్ధంతి సందర్భంగా అచ్యుతాపురం కూడలి, ఎస్ఈజెడ్ కాలనీలోని వైఎస్ఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే కన్నబాబురాజుతో పాటు డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. పేదలకు బియ్యం, కూరగాయలు అందజేశారు. దుప్పుతూరు సచివాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షుడు శంకర్‌రావు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. కో ఆప్షన్ జెడ్పీ సభ్యుడు నర్మాల కుమార్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పిన్నంరాజు వాసు, ఎంపీపీ భర్త కోన బుజ్జి, అచ్యుతాపురం సర్పంచ్ విమలనాయుడు, మడుతూరు ఎంపీటీసీ శనివాడ జువ్వాలనాయుడు, దేముడు, చుక్కా అనురాధ, లాలం శ్రీను, అడిగర్ల దేముడు, శెట్టి నాగేశ్వరరావు, పైడియ్యనాయుడు, ఎంపీటీసీ శ్రీను, ప్రగడ తాతబాబు, జగ్గారావు పాల్గొన్నారు.



వాడ్రాపల్లిలో పేదలకు బియ్యం పంపిణీ చేస్తున్న సర్పంచ్ నూకరాజు



దిమిలిలో రాజన్నకు పూలమాల వేస్తున్న సర్పంచ్ చిలుకు

- మల్లవరంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి పిన్నంరాజు వాసు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రావి శోభన్ బాబు,వెంకటేశ్వరరావు, శివ,బత్తిన పెద రమణ, నాయుడు, చందక బాబ్జి, నాగేశ్వరరావు, జనపరెడ్డి రాజు, కాశీనాయుడు, సూరిబాబు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం : మండల కేంద్రంలో మహానేత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి బొలిశెట్టి గోవిందరావు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వైఎస్సార్ సేవలను కొనియాడారు. పెట్టుగోళ్లపల్లి, పెదగుమ్ములూరు,సర్వసిద్ధి, బంగారమ్మపాలెం తదితర గ్రామాల్లోనూ వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీపీ కోన లోవలక్ష్మి, జెడ్పీటీసీ కాకర దేవి, వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు సర్పంచ్‌లు సంఘ అధ్యక్షుడు కర్రి సత్యానారాయణ, సర్పంచ్‌లు భూపతి అప్పారావు, దూళి శ్రీనుబాబు, శానాపతి శ్రీరాములు, వైస్ ఎంపీపీ చోడిపల్లి అప్పన్న, ఎంపీటీసీ బైపా శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ సీహెచ్ కోదండం, మాజీ సర్పంచ్ లక్కోజు ఆదిమూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు, గుర్రం నానాజీ, పోచిన నరేష్, చొప్పా రాజు, కర్రి కోటేశ్వరరావు, పెదబ్బాయి పాల్గొన్నారు. వైఎస్సార్ వర్ధతి పురస్కరించుకుని పులిహోర పంపిణీ చేశారు.



పాములవాకలో వృద్ధులకు వస్త్రాలు అందిస్తున్న శ్రీనివాసరావు



నక్కపల్లి ఏరియా ఆస్పత్రిలో రోగులకు పాలు రొట్టెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



యలమంచిలిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు



వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే



అచ్యుతాపురం ఎస్ఈజెడ్ కాలనీ వద్ద పేదలకు బియ్యం అందజేస్తున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు

ఉచిత విద్యుత్ ఘనత రాజన్నదే : ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

యలమంచిలి : రైతులు కష్టాలు తీర్చేందుకు ఉచిత విద్యుత్ ఫైల్‌పై తొలి సంతకం చేసిన ఘనత వైఎస్సార్‌దేనని యలమంచిలి ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు అన్నారు. పట్టణంలో గురువారం ఆయన స్టేషన్‌రోడ్డులో ఉన్న వైఎస్సార్ కాంస్య విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. కొత్త పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. వృద్ధులు, మహిళలకు చీరలు, వస్త్రాలు పంపిణీ చేశారు. వైఎస్సార్ బాటలోనే ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని అన్నారు. ఎంపీపీ గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు నాగేశ్వరావు, అర్రెపు గుప్తా, పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు యర్రయ్యదొర, కొల్లి త్రినాథ్, సచివాలయ కన్వీనర్ శివ, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు షేక్ సయ్యద్ బీబీ, మున్సిపల్ కమిషనర్ వీరయ్య, ఎంపీడీవో అప్పలనాయుడు పాల్గొన్నారు.



మల్లవరంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



రాంబిల్లిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న శిరీషశ్రీనుబాబు, నాగరాజు



ఏటికొప్పాకలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు సంధ్యారాణి



అచ్యుతాపురం మండలం ఉప్పవరంలో..



ఎస్.రాయవరంలో

అర్హులందరికీ పింఛన్ల మంజూరు

మునగపాక : అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్‌లు మంజూరు చేస్తున్నామని డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ అన్నారు. మునగపాక గ్రామానికి కొత్తగా మంజూరైన పింఛన్‌లను ఆయన శనివారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తోందని, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మళ్లీ పట్టం కట్టాలన్నారు. మునగపాక ఎంపీటీసీ-2 సూరిశెట్టి రాము అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, సచివాలయాల మండల కన్వీనర్ గణేష్, సర్పంచ్‌లు అప్పారావు, గంగప్పలనాయుడు, ఎంపీడీవో మన్మథరావు,పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి రామ్మోహనరావు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పిల్లి కనకలక్ష్మి అప్పారావు, పార్టీ అధికార ప్రతినిధి కాశీబాబు, ఎంపీటీసీలు బోడకుర్తి గణేష్, మళ్ల కాశీ సురేష్ పాల్గొన్నారు.



మునగపాకలో కొత్త పింఛన్‌లు అందజేస్తున్న డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ

ఘనంగా తోడపెద్దు పాలుకొలుపు ఉత్సవం

మునగపాక : మండల కేంద్రంలో శనివారం తోడపెద్దు పాలుకొలుపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మునగపాకలోని యర్ర వెంకయ్య తోడపెద్దు పాలు కొలుపు కార్యక్రమంలో జిల్లా పరిధిలో 18 సేవగరిడీలు పాల్గొన్నాయి. సేవ గరిడీలతో పాటు తోడపెద్దులను గ్రామంలో ఊరేగించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు తోడపెద్దులను దర్శించుకున్నారు. మునగపాక ఇందిరమ్మ కాలనీ వాసులు ఈ కార్యక్రమానికి బూరెను సమకూర్చారు. సంతబయిన తంపరమూల సంఘం ఆధ్వర్యంలో శీతలపానియాలను అందజేశారు. సేవగరిడీల కళాకారులను సత్కరించారు.



ఆకట్టుకుంటున్న సేవగరిడీ

శభాష్ వలంటీర్



కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రమణమ్మకు పింఛన్ అందజేస్తున్న సిరసపల్లి వలంటీర్ సునీల్

మునగపాక: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థ మంచి ఫలితాలు ఇస్తుంది. తమకు కేటాయించిన 50 గృహాలకు మెరుగైన సేవలందిస్తున్న వలంటీర్లు తమ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. మండలంలోని టి.సిరసపల్లి-1 సచివాలయ పరిధిలోని అల్లూరి రమణమ్మ అనారోగ్యంతో బాధపడుతూ విశాఖలోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో సంబంధిత వలంటీర్ చిట్టిబోయిన సునీల్ శనివారం సొంత ఖర్చుతో విశాఖ వెళ్లి కేర్‌లో చికిత్స పొందుతున్న రమణమ్మకు సెప్టెంబర్ నెలకు సంబంధించిన పింఛన్‌ను అందజేశారు. దీంతో గ్రామస్తులు ఆయనను అభినందిస్తున్నారు.

చిన్నారులకు ఉచిత వైద్య శిబిరం

ఎస్.రాయవరం : చిన్నారుల్లో వ్యాధినిరోధకశక్తి పెరిగేందుకు తగిన ఆహారం అందివ్వాలని పెనుగొల్లు పీహెచ్‌సీ వైద్యాధికారి రాజేశ్వరి అన్నారు. పెనుగొల్లు పీహెచ్‌సీ పరిధిలో వమ్మవరం గ్రామంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. చిన్నారులకు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

ఘనంగా బొలిశెట్టి గోవిందు జన్మదిన వేడుకలు



గోవిందు జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంచుతున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

ఎస్.రాయవరం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి బొలిశెట్టి గోవిందు అందిస్తున్న సేవలు అమోఘమని పాయకరావుపేట ఎమ్మెల్యే బాబూరావు అన్నారు. మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి బొలిశెట్టి గోవిందరావు 52వ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. గోవిందుకు మంచి ఆరోగ్యం సమకూరాలని, వచ్చే పుట్టిన రోజులు వేడుకలు మరింత ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ అమ్మాజీ, అనకాపల్లి జిల్లా కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ కాకర దేవి, ఎంపీపీ లోవలక్ష్మి, సర్పంచ్‌లు సంఘ అధ్యక్షుడు కర్రి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ అప్పన్న, సర్పంచ్‌లు శానాపతి శ్రీరాములు, శ్రీనుబాబు, పీఏసీఎస్ చైర్‌పర్సన్ నాగరాజు, వియ్యపు వరహాలు, వెదుళ్ల బంగారి, గుర్రం నానాజీ, చొప్పారాజు, పోచిన నరేష్, నల్లపురాజు వెంకటరాజు, బొజ్జన్న, కర్రి వరహాలరావు , నాగంబోయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యను పరిష్కరించాలి

అనకాపల్లిటౌన్: మండలంలో సుందరయ్య పేట, వెంకుపాలెం, సీతానగరం, తగరంపూడి గ్రామాల్లో విద్యుత్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు చర్యలు తీసుకోవాలని సుందరయ్యపేట గ్రామ ప్రజలు సురేష్, రాజు, స్వాతి, గణేష్‌లు శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఆరు మాసాలుగా విద్యుత్ సమస్య ఉందన్నారు.